హుస్నాబాద్: పాట్లపల్లి ఆలయంలో శివలింగం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న మధుసూదనాచారి, వినోద్‌కుమార్, సతీశ్‌కుమార్

బెజ్జంకి: లక్ష్మీపూర్ శివాలయంలో పూజలు చేస్తున్న ఎంపీపీ లింగాల నిర్మల

గజ్వేల్‌అర్బన్: గజ్వేల్ శివాలయంలో అభిషేకాలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి

వర్గల్: స్వయంభులింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రాయపోల్: ఉమాపార్థేశ్వరాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

శంభో శంకర

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- పెద్ద ఎత్తున పూజలు చేసిన ప్రజాప్రతినిధులు

మహాశివరాత్రి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయాల్లో పరమశివుడిని కొలుస్తూ రుద్రాభిషేకాలు చేశారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కల్యాణోత్సవాలు నిర్వహించారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, జనగామ నియోజకవర్గాల్లోని ఆలయాలను భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పూలు,పండ్లు, పూజా సామగ్రి కొనుగోళ్లలో దుకాణాలు కిటకిటలాడాయి. ఉపవాసాల నేపథ్యంలో భక్తులు పండ్లను కొనుగోలు చేస్తుండగా, వాపారులు ధరలు ఆమాంతం పెంచేశారు. భజనలు, కీర్తనలు, ఉపవాసదీక్షలతో దేవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివెరిసింది. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

-సిద్దిపేట జిల్లానెట్‌వర్క్, మార్చి 8

మద్దూరు: ధర్మారం అర్ధనారీశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

గజ్వేల్‌అర్బన్: పార్థివేశ్వరాలయంలో లింగానికి పూజలు చేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

సిద్దిపేట: కోటిలింగాల దేవాలయంలో బారులు తీరిన భక్తులు

చేర్యాల పట్టణంలోని శివాలయంలో అభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు

కొండపాక(కుకునూరుపల్లి): మర్పడగ సంతాన మల్లికార్జున ఆలయానికి వచ్చిన ప్రతాప్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న హరినాథశర్మ

తొగుట: తొగుట-రాంపూర్ మధనానంద శారదా క్షేత్రంలో ఒడిబియ్యం పోస్తున్న మహిళలు

కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకువెళ్తున్న రైతులతో మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 8 : కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు వేధిస్తున్నాయని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని మర్పడగ మల్లిఖార్జున క్షేత్రానికి వెళ్లి తిరిగి వస్తున్న ప్రతాప్‌రెడ్డికి మర్పడగ శివారులో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకువెళ్తున్న రైతులు కనిపించడంతో ప్రతాప్‌రెడ్డి తన వాహనాన్ని ఆపి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏమైందని రైతులను అడుగగా.. కరెంట్ సక్కగ రావడం లేదని, వచ్చిపోయే కరెంట్‌తో లోడు ఎక్కువ తక్కువతో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని రైతులు ప్రతాప్‌రెడ్డికి సమాధానం చెప్పారు. చేతికి వచ్చిన పంట కండ్ల ముందే ఎండిపోయేలా ఉందని బాధపడ్డారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను తొగుట మండలం తుక్కాపూర్‌కు తీసుకువెళ్తున్నామని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉందని ప్రతాప్‌రెడ్డి రైతులను అడుగగా.. గప్పుడు ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోలేదని, 24 గంటల కరెంట్ మంచిగా ఇవ్వడంతో పంటలు బాగా పండినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువుకాలం మొదలైందని, మున్ముందు ఇంకా ఎన్ని బాధలు పడాలో, రైతులకు పరేషాన్ తప్పేలా లేదని రైతులు వాపోయారు. ఎండ బాగా కొడుతున్నదని, ట్రాన్స్‌ఫార్మర్‌ను బాగుచేయించి బాయికాడ ఫిట్ చేసుకొని పొలం పారించుకోవాలే అని రైతులు ముందుకు సాగారు. మీరేం బాధపడకండి, మళ్లీ మన కేసీఆర్ సార్ ముఖ్యమంత్రిగా రైతు ప్రభుత్వం వస్తుందని రైతులకు ప్రతాప్‌రెడ్డి ధైర్యం చెప్పారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం

హుస్నాబాద్, మార్చి 8: హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలోని స్వయంభూ రాజేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 70 శివాలయాలు ఉన్నాయని, వీటిని భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆలయానికి పట్టు వస్త్రాలు తెస్తున్న మంత్రికి ఆలయ పూజారులు, కార్యనిర్వహణాధికారి కిషన్‌రావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, నాయకులు మంద పవన్, కేడం లింగమూర్తి, జంగపల్లి అయిలయ్య, కర్ర రవీందర్‌రెడ్డి, బంక చందు పాల్గొన్నారు.

ఖాత గ్రామంలో హరీశ్‌రావు పూజలు

ఖాత మహాదేవుని స్వామికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నంగునూరు, మార్చి 8 : మండలంలోని ఖాత గ్రామంలో మహాదేవుడిస్వామి ఆలయాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు.

నిరుపేదలకు అండగా కేసీఆర్

సిద్దిపేట కమాన్, మార్చి 8 : నిరుపేదలకు కేసీఆర్ అండగా నిలిచారని.. ఎన్నికల హామీలో ఇవ్వని పథకాన్ని అమలు చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట అర్బన్ మండలానికి చెందిన 50 మందికి 59 జీవో పట్టాలు, 29 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల పెండ్లికి ఆర్థిక భరోసా.. ఆర్థిక చేయూత కల్యాణలక్ష్మి పథకమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, నాయకులు సంపత్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి మాజీ మంత్రి పరామర్శ

సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు, జర్నలిస్టు రంగధాంపల్లి శ్రీనివాస్‌గౌడ్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. 13వ వార్డు కౌన్సిలర్, పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ విరోభ ఇటీవల అనారోగ్యం కారణంగా చికిత్స పొందగా.. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు వీరందరి వద్దకు వెళ్లి పరామర్శించారు.

సిద్దిపేటలో పట్టా అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

రేపు ప్రవేశ పరీక్ష

సిద్దిపేట టౌన్,మార్చి 8 : గ్రూప్స్ పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 10న సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కవిత,స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏమైనా రెండు సమాచారాలను మాత్రమే నింపి ఆన్‌లైన్‌లో అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కులను బట్టి అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తామన్నారు.

విద్యను మించిన ఆయుధం లేదు

రాయపోల్,మార్చి 8: విద్యను మించిన ఆయుధం లేదని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక సేవకురాలు మహ్మద్ సూల్తాన ఉమర్ అన్నారు. దౌల్తాబాద్ మండలం శౌరీపూర్ గ్రామానికి చెందిన చెన్నారాజు ఇటీవల వెలువడిన ఫలితాల్లో గురుకుల ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా శుక్రవారం ఆయన్ను సన్మానించారు. జర్నలిస్ట్ రాజు, ఫౌండేషన్ కోశాధికారి మహ్మద్ ఉమర్, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

సిద్దిపేట టౌన్, మార్చి 8 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సిద్దిపేట కోటిలింగాల దేవాలయంలో హిమగిరి డ్యాన్స్ అకాడమీ నాట్య గురువు సుజన ఆధ్వర్యంలో అర్థనారీశ్వర స్తోత్ర నాట్యం అందరినీ అలరించింది. అక్షిత, నమ్రతలు నర్తించి నృత్య నీరాజనం అర్పించారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లాతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

చేర్యాల, మార్చి 8 : పరమ శివుడి ఆశీస్సులతో జనగామ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆకాంక్షించారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కొమురవెల్లి మల్లన్న ఆలయంలో స్వామివారిని దర్శించుకుని అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఆలయాలు అభివృద్ధి చెందాయన్నారు. అంతకుముందు చేర్యాల పట్టణంలోని టీ పాయింట్‌లోబీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే టీ తాగారు. కార్యక్రమంలో ఎంపీపీలు బద్దిపడిగె కృష్ణారెడ్డి, పుల్లంపల్లి కరుణాకర్, జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, వైస్ ఎంపీపీ కాగితా రాజేందర్‌రెడ్డి, చేర్యాల మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, కౌన్సిలర్‌లు చంటి, సతీశ్, గొల్లపల్లి కిష్టయ్య, గదరాజు చందు, సార్ల కిష్టయ్య, శివగారి అంజయ్య, ముత్యం నర్సింహులు, పచ్చిమడ్ల మానస, ముత్యం మహేశ్‌గౌడ్, కొండా శ్రీధర్, మాజీ సర్పంచ్ యేనుగుల దుర్గయ్య, గోనే హరి, బొంగు రాజేందర్‌రెడ్డి, బూరుగు స్వామి, ఆకుల రాజేశ్‌గౌడ్, ఏర్పుల మహేశ్, పచ్చిమడ్ల సిద్ధిరాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో ఆలయాలకు మహర్దశ

- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్
- పొట్లపల్లి ఆలయ అభివృద్ధిపై మంత్రి పొన్నం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, మార్చి 8: బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలోని స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలయాలు అభివృద్ధి చెందినప్పుడే భవిష్యత్ తరాలకు చరిత్ర తెలుస్తుందన్నారు. యాదాద్రితోపాటు పలు ఆలయాలను అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ మాట్లాడుతూ పొట్లపల్లి ఆలయం అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు పొట్లపల్లి ఆలయం ఆవరణలోనే హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు మంత్రి పొన్నం బాండ్ రాసి ఇచ్చాడని, బాండ్‌లో చెప్పిన విధంగా నియోజకవర్గ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి కృషి

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

రాంపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

చేర్యాల, మార్చి 8 : పల్లెలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఎస్‌డీఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండలంలోని ఆకునూరు, కొత్తదొమ్మాట, కడవేర్గు, రాంపూర్, వేచరేణి, ముస్త్యాల, మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకువచ్చి అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, చేర్యాల టౌన్ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, నాయకులు బనుక శివరాజ్‌యాదవ్, మహాదేవుని శ్రీనివాస్, రంగు శివశంకర్, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, ముస్త్యాల యాదగిరి, కామిడీ జీవన్‌రెడ్డి, సనాది భాస్కర్, అంబాల శ్రీనివాస్, ముస్త్యాల దామోదర్, వెలుగల రఘువీర్, తాళ్లపల్లి రమేశ్, దాసరి శ్రీకాంత్, తాళ్లపల్లి వెంకటేశ్, బుడిగే రమేశ్, కాటం శ్రీనివాస్, భూమని బాలరాజ్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ జర్నలిస్టు నర్సిరెడ్డిని ఆయన మండలంలోని ఆకునూరులో పరామర్శించారు.ప్రభుత్వం అన్ని విధాలుగా జర్నలిస్టులను ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

మహిళా పోలీసులకు సన్మానం

సిద్దిపేట టౌన్, మార్చి 8 : ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట టూ టౌన్ పోలీస్‌స్టేషన్ మహిళా పోలీసులను 20 వార్డు కౌన్సిలర్ రియాజుద్దీన్ శుక్రవారం సత్కరించారు.ఈ సందర్భంగా వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.కార్యక్రమంలో సీఐ ఉపేందర్,ఎస్సై వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, మార్చి 8 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మహిళా సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్‌ను స్వేరో నెట్వర్క్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు.కార్యక్రమంలో ఉప్పులేటి బాబు, రమేశ్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఆనంద్, అనిల్ పాల్గొన్నారు.

దివంగత నేతల స్ఫూర్తితో ముందుకు సాగాలి

చేర్యాల, మార్చి 8 : దివంగత నేతల స్ఫూర్తితో సీపీఎం శ్రేణులు ముందుకు సాగాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం కామ్రేడ్ రాళ్లబండి వెంకటేశం తొమ్మిదో వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా రాళ్లబండి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో, నాయకులు శ్రీహరి, బండకింది అరుణ్‌కుమార్, ముస్త్యాల ప్రభాకర్, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, బోయిని మల్లేశం, రాళ్లబండి భాస్కర్, బొంగోని భాస్కర్, రాళ్లబండి చందు, శోభ, రంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 8 : కొండపాక ఉమ్మడి మండల వ్యాప్తంగా శుక్రవారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొండపాక మండలం మర్పడగలో గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని ఎంపీటీసీ పత్తి ఆంజనేయులు సన్మానించారు. కుకునూరుపల్లి మండలంలోని రామచంద్రపూర్‌లో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. లకుడారంలో బీసీ జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య ఆధ్వర్యంలో మహిళలను సన్మానించడంతో పాటు పీఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్‌తో కలిసి మహిళలకు జ్ఞాపికలు అందజేశారు.

కొడకండ్ల, ప్రజ్ఞాపూర్‌లో ..

గజ్వేల్, మార్చి 8: డీబీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా శ్రామిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని కొడకండ్ల, ప్రజ్ఞాపూర్‌లో మహిళా కూలీలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎగొండస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

లకుడారంలో మహిళలను సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న బీసీ జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య

గ్రామాలాభివృద్ధే లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న నర్సారెడ్డి

గజ్వేల్, మార్చి 8 : గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకుసాగుతుందని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. మండలంలోని దిలాల్‌పూర్‌లో శుక్రవారం సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు సాజిద్, రాజశేఖర్‌రెడ్డి, సురేశ్, వాయిద్, కరుణాకర్ పాల్గొన్నారు.